---

వలపే వెన్నెలగా బ్రతుకే పున్నమిగా జతగా జరిగే చల్లని ఈ రేయి

ఎపుడు ఇటులే నిలవాలి ఈ కలలే నిజమై విరియాలి

అల్లరి గాలికి నేలకు రాలే మల్లెను దోసిట దాచావు

అల్లరి గాలికి నేలకు రాలే మల్లెను దోసిట దాచావు

అనురాగముతో అల్లిన మాలగా నీ మెడ లోనే నిలిపావు

తోడూ నీడ అయ్యావు

వలపే వెన్నెలగా బ్రతుకే పున్నమిగా

సొగసు మనసు కానుక చేసి నాలో సగమై నిలిచావు

సొగసు మనసు కానుక చేసి నాలో సగమై నిలిచావు

చీకటి వెలుగులు చేరిసగము పంచుకునేము ఏనాడూ

ఎదలో జతగా వెలిగావు

వలపే వెన్నెలగా బ్రతుకే పున్నమిగా జతగా జరిగే చల్లని ఈ రేయి

ఎపుడు ఇటులే నిలవాలి ఈ కలలే నిజమై విరియాలి

వలపే వెన్నెలగా బ్రతుకే పున్నమిగా

www.telugulyrics.org



Contributed By: Vadisetty Rammohan Rao